19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

బుధవారం | 29 అక్టోబరు 2025 | పేజీలు 8







# 'మొంథా' బీభత్సం

- ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం అలర్ట్
- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు
- ఈదురుగాలులకు నేలకొరిగిన వృక్షాలు, చెట్లు
- మంత్రి స్వామి ఆదేశాలతో అధికార యంత్రాంగం అప్రమత్తం
- కలెక్టర్ పి.రాజాబాబు నేతృత్వంలో తుపాను సహాయక చర్యలు
- పాకల సముద్ర తీరంలో పర్యటించిన మంత్రి స్వామి, స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్
- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి బాపట్ల జిల్లాలో పర్యటించిన జోనల్ స్పెషల్ ఆఫీసర్ సిసోడియ

సూర్యప్రతినిధి, ఒంగోలు

మొంథా తుఫాను ప్రభావాన్ని ప్రజలు తేలికగా తీసుకోకూడదని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మొంథా తుఫాను నేపథ్యంలో మంగళ వారం ఉదయం మంత్రి స్వామి, జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్‌తో కలసి సింగరాయకొండ మండలంలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. తొలుత ఊళ్ళపాలెం, పల్లెపాలెంను సందర్శించి జోరువానలో గ్రామస్థులతో మాట్లాడుతూ ఇళ్ళకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, అధైర్యపడొద్దని, ప్రభుత్వం అండగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తుల్లో భరోసా కల్పించారు. అనంతరం పాకలచెల్లెమ్మగారి పాలెంలో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాన్ని సందర్శించి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై తుఫాన్ బాధితులతో మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం అన్నీ ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వెళ్లరాదని, అధికారులకు సహకరిస్తూ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పాకల బీచ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించి, అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావం ప్రజలపై పడరాదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుంద న్నారు. అధికార యంత్రాంగం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లుపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు వీడియో,







టెలీ కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షిస్తున్న ట్లు మంత్రి తెలిపారు. ఎక్కడా ఆస్తి, ప్రాణనష్టం జరగరాదని జిల్లా యంత్రాం గానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాకల చెల్లెమ్మగారి పాలెంలో ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, అధికారుల సహాయక చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు.

జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ మొంథా

మిగతా 6లో

# జోరువానలో డిజె సుడిగాలి పర్యటన



- తుపానుతో ఒంగోలులో నీట మునిగిన శివారుకాలనీలు
- జిల్లా ఎస్పీతో కలిసి శివారు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల
- సుజాతనగర్, సమతానగర్, పిటిసి ప్రాంతాల్లో పర్యటన
- పిటిసి ప్రాంగణంలో చేరిన వర్షం నీరు
- సమస్యను పరిశీలించాలని అధికారులకు సూచనలు ఇచ్చిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: తుపాను కారణంగా ఒంగోలు నగరంలో పలు ప్రాంతాలు భారీ వర్షాల ప్రభావంతో నీట మునిగాయి. ఒంగోలు సుజాత నగర్ పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువగా చేరి, పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రాంగణంలో నీరు చేరడాన్ని పరిశీలించారు. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, పిటిసి ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాధిక, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఓడా చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావులు పరిశీలించారు. నీరు బయటకు పంపిం చాలనే అంశంపై సంబంధిత శాఖలతో సమీక్ష నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు అధికారులందరూ సమన్వయంతో

మిగతా 6లో



# తుపాను కారణంగా ప్రజలు ఆందోళన చెందవద్దు: ఎమ్మెల్యే







వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మోంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని,కానీ అప్రమత్తంగా ఉండా లని శాసనసభ్యులు నక్క ఆనందబాబు విజ్ఞప్తి చేశా రు.మంగళవారం నియోజకవర్గంలోని జంపని, వేమూరు గ్రామాలలో తుఫాన్ కారణంగా పునరా వాస కేంద్రాల్లో నున్న బాధితులను ఎమ్మెల్యే పరా మర్శించారు.అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మండలంలో ని జంపని గ్రామంలోని హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రెహాబిలిటేషన్ సెంటర్‌ను సందర్శించి,అక్కడ ఆశ్రయం పొందిన వారిని పరామర్శించారు.వారికి ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, ప్రజలు ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం ఉంచి సహకరించాలని ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తెలిపారు.మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై మంగళవారం నుంచి అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని మన ప్రాంతంలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగిరెడ్డి, తహసిల్దారు సుశీల, ఎంపీడీవో రవికుమార్,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య,అధికారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోపాడు రిజర్వాయర్‌ను పరిశీలించిన అధికారులు

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్ పరిసరాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార ప్రముఖులు రిజర్వాయర్‌కు ఉన్న పరిస్థితులను పరిశీలించారు.సెప్టెంబర్ చివరి వారం నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్‌లోకి నీరు చేరుతుండటంతో సురక్షిత చర్యల్లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ రవి తేజ, మండల తహశీల్దార్ ఆర్.వాసుదేవరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, మోపాడు రిజర్వాయర్ సూపర్ ఛైర్మన్ మోరుబోయిన నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి గోళ్ళ వీరబాబు, మోరుబోయిన గిడ్డయ్య యాదవ్ తదితరులు పర్యటించారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రిజర్వాయర్, పరిసర గ్రామాలకు ఇప్పుడే ఎలాంటి ముప్పు లేదని అధికారులు హామీ ఇచ్చారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన పర్యవేక్షణ, జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన సుధాకర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మేజర్ న్యూస్ మొంథా తుఫాను నేపథ్యంలో కందుకూరు ని యోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో మండలంలోని చాకిచర్ల,పెద్దపట్టపుపాలెం తుఫాన్ షెల్టర్ లోని 110 మంది తుఫాను ప్రభావిత బా ధితులకు సొంత నిధులతో తెలుగుదేశం పార్టీ నాయ కులు పొడపాటి సుధాకర్ మంగళవారం దుప్పట్లు పం పిణీ చేశారు.మండల తీర ప్రాంత గ్రామాల్లో ఆయన పర్యటించి ఆహారం తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటూ ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుం టూ వారికి కావలసిన మందులను అందుబాటులో ఉం చారు.పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి అందుతున్న సౌకర్యాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,మిరియం మల్లి కార్జున టి రమేష్ అశోక్,వెంకట్ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతున్న అధికారులు



తాళ్ళూరు మేజర్‌న్యూస్: తుఫాన్ విరుచుకుపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి పర్యవేక్షణలో ప్రజల కోసం . ప్రజలు శ్రేయస్సు కోసం నిరంతరం కష్టపడు తున్న మండల అధికారులు ఎంపీ డీవో అజిత తాసిల్దార్ రమణారావు ఎంఈఓ సుబ్బయ్య ఎఓ ప్రసాదరావు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తూర్పు గంగవరం ఆరోగ్య కేంద్ర వైద్యురాలు మౌనిక తదితర శాఖల మండల అధికారులు ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కష్టపడుతున్నారు. తుఫాను బాధితులకు గుంటి గంగమ్మ దేవస్థానం వద్ద సర్వజన అన్నదాన సత్రంలో శిబిరం ఏర్పాటు చేసి వారికి భోజనం ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మందులు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఇంటి నుంచి బయటకు రావద్దని సూచించారు.

## ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ళపల్లి గ్రామ పంచాయతీ ఎస్టి కాలనీకి చెం దిన 120 కుటుంబాలు తుఫాన్ కారణంగా నిత్య సరు కులు లేక ఇబ్బంది పడుతు న్నారు. రెవె న్యూ రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో అనగాని శివప్రసాద్ సూచనలతో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతి కుటుం బానికి బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందిం చారు. కార్యక్ర మంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉప్పాల సాంబశివరావు, వంగర చక్రవర్తి, సుభాని, షాజాద్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలపాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపే ఏర్పాట్లు జరుగు తున్న సమయంలో నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఒక సామా జిక వర్గం అడ్డుపడుతుందన్న సమా చారంతో ప్రభుత్వం ప్రజల కోరిక మేరకు వెంటనే నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని 139 బీసీ కులాల జేపీసీ రా ష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళ వారం తెలిపారు.రామాయపట్నం పోర్టు ప్రకా శం జిల్లాకు వెళ్తుందని ఒ క సామాజిక వర్గం రాజకీయంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకొస్తుందని,ఎన్నికల సమయంలో చంద్రబాబు నా యుడు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గాన్ని ప్రకా శం జిల్లాలో కలిపితే నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్య క్తం చేస్తూ పండుగ చేసుకుంటారని తెలిపారు.స్థానిక ఎ మ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు న్యాయం చేయా లని తెలిపారు.లేనిపక్షంలో ఎంతటి పోరాటానికైన ప్రజలు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాసులు తెలిపారు.



## కెజిబివి పరిశీలించిన అధికారులు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండ లకేంద్రమైన సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంను మంగళవారం మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా కెజిబివి నందు తరగతి గదులు,వంటశాల, ఇతర వసతులు పరిశీలించి సమస్యల గురించి అదేవిధంగా ప్రస్తుతం మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు లీకేజీలు తదితర విషయాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్నందున విద్యా ర్థినులు జాగ్రత్తగా ఉండాలని సూచించి సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేయాలని తగుజాగ్రత్తలు తీసుకుని అప్రమ త్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్ర మంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ హుస్సేన్, ఆర్ఐ సురేష్ రెడ్డి,రెవెన్యూ,కెజిబివి సిబ్బంది ఉన్నారు.

# ఉద్యానవన పాదుల్లో కుళ్ళు ఆరంభం



పామూరు, మేజర్‌న్యూస్ : బంగా ళాఖాతంలో వాయుగుండం ప్రభావం తో కురుస్తున్న వర్షాలకు ఉద్యానవన తోటలు ఇబ్బందుల్లో పడుతున్నాయి. బత్తాయి, నిమ్మ మొక్కల పాదుల్లో నీరు ఎక్కువసేపు నిలిచిపోయి వేరు కుళ్ళు బంకతెగులు వ్యాధులు విస్తరిస్తున్నా యని డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. ఫైటోఫ్థోరా జాతి శిలీంద్రాలు ఈ వ్యాధికి ప్రధాన కారణం అన్నారు. వ్యాధిగ్రస్త మొక్కల కాండం భూమికి దగ్గరగా ఆయిల్ పూసినట్లుగా మార్చి తర్వాత బంక కారుతుందన్నారు. బెరడు పగిలి, ఆకులు పసుపుపాడి రంగులోకి మారి నేలచూపు చేస్తాయి అన్నారు. కొమ్మలు ఎండిపోయి పండ్లు రాలి పోతాయి.వర్షాలు తగ్గగానే తోటలో వ్యాధిగ్రస్త మొక్కలను గుర్తించి ఎర్ర రిబ్బన్ కట్టాలన్నారు. బంక కారిన ప్రదేశాలను పదునైన కత్తితో గోకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు క్లోరోఫైరీఫాస్ పేస్ట్ రాయాలన్నారు. ఎండిన కొమ్మలను తొలగించి కాల్చాలి. డ్రెంచింగ్ కోసం మెటాలాక్సిల్ మాంకోజెబ్ 500 గ్రాములు, గిబరెల్లిక్ యాసిడ్ 200 మి.లీ, ఎఫ్4 ఫార్ములా 400 మి.లీ, క్లోరోఫైరీఫాస్ 100 మి.లీ, హ్యూ మిక్, ఫల్విక్, అమినో యాసిడ్లు 400 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి ఒక్కో మొక్క పాదులో 35 లీటర్లు వాడాలి. మొదటి, ఐదవ, పదవ రోజు ఈ పద్ధతి పునరావృతం చేయాలన్నారు. కొత్త ఇగురు వెలసినప్పుడు ఫోసేటిల్ Al 80% (2 గ్రా/లీటరు), ఇమిడాక్లోప్రిడ్ 17.8% (0.5 మి.లీ/లీటరు), ప్లాంట్ గ్రోత్ ప్రమోటర్ (2 మి.లీ/లీటరు) కలిపి పిచికారీ చేయాలి అన్నారు.డబుల్ రింగ్ డ్రైనేజ్ ద్వారా మొక్క పాదుల్లో నీరు నిలవకుండా చూసుకోవాలి. ఇది వ్యాధి పునరావృతిని నిరోధిస్తుంది అని డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ రైతులకు ఉచిత సాంకేతిక సేవలు అందిస్తోందని రైతులకు సలహాలు సూచనల కోసం 9849715564 ను సంప్రదించాలని డాక్టర్ ఆర్ఎస్ఎస్ తెలిపారు.

# నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మరియు ఐలవరం గ్రామాలలోని రిహేబిలిటేషన్ సెంటర్లలో ఉన్న పేదకుటుంబాలకు మరియు పీ 4 కుటుంబాలకు స్థానిక వెలుగు వివోఏ లు మరియు సిబ్బంది సహకారంతో నిత్యావసర సరుకులు (బియ్యం, కందిపప్పు, నూనె, చింతపం డు శనగగుళ్ళు,ఖర్జూరాలు,పెద్ద ఉల్లిపా యలు, గోధుమపిండి,బిస్కెట్ ప్యాకెట్లు, అరటిగెలలు. వేమూరు నియోజకవర్గ డి ఆర్ డి ఏ,వెలుగు ప్రత్యేక అధికారి మాచవరపు రమేష్ బాబు మరి యు స్థానిక ఏపీఎం గుడిమెట్ల శ్రీమ న్నారా యణ అధ్వర్యం లో స్థానిక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా,సుందరరావు,కుంచె నగేష్ కుమా ర్,యడ్ల జయ శీలరావు,కంభం సుధీర్, మాచర్ల నాగరాజు,కొండలు,దీపాల ప్రసాదుల చేతుల మీదుగా పై నిత్యావసర వస్తువులను పంపిణీ చేయటం జరిగింది.తదనంతరం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రిహేబిలి టేషన్ సెంటర్ లో ఉన్న ప్రజలకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి లు,వీఆర్వోలు, పంచాయతి కార్యదర్శులు, యానిమేటర్లు పాల్గొన్నారు.



## తుపాను రిలీఫ్ సెంటర్‌ను సందర్శించిన మున్సిపాలిటీ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తుఫాన్ బాధితుల కోసం కనిగిరి పి ఎం శ్రీ జెడ్ పి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిలీఫ్ సెంటర్‌ను మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం సందర్శించారు.రిలీఫ్ సెంటర్‌లో తుఫాన్ బాధితులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, వైద్యసేవలు, మరియు నివాస సదుపాయాలను ఆయన పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకు న్నారు.చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి శాసన సభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి, అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ అన్ని విభా గాలు పనిచేస్తున్నాయని అన్నారు.సహాయక చర్యల్లో పాల్గొని సేవలను అందిస్తున్న వారిని ఆయన అభినంది ంచారు. అనంతరం పునరావాస కేంద్రంలో ఉన్నవారికి భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి,గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగును పరిశీలించిన అధికారులు

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మంగమూరు సమీపంలో గల నల్లవాగును సోమ వారం స్పెషల్ ఆఫీసర్ పి శ్రీహరి ఆధ్వర్యంలో ఎంపీడీవో. డి.సురేష్ బాబు, తాహ సిల్దార్ ఎస్ ఎల్. నారాయణ రెడ్డి టీం పరిశీలించారు. నల్ల వాగుకు అధికంగా వర్షపు నీరు చేరుకోవడంతో ఒంగోలు మంగ మూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రెవెన్యూ, మండల పరిషత్తు, సచివాలయం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్లవాగు వద్ద ఎటు వంటి ప్రమాదాలు జరగకుండా బందోబస్తు చర్యలను చేపట్టారు. అంతేకాకుండా పోలీస్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో టీములను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచా యతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, వీఆర్వో దాసరి శ్రీనివాసులు, సచివాలయం, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలో స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీహరి ఆధ్వర్యం లో ముమ్మరంగా గ్రామాల్లో వాగులు, డొంకలు, తదితర ప్రాంతాలను అధి కారులు బృందం, తదితరులు పరిశీలిస్తున్నారు.





## మున్సిపాలిటీలో తుపాను ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ కమిషనర్

కనిగిరి, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలో పారిశుధ్యం, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన జగనన్న కాలనీ, బొగ్గులగొంది, శివనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మునిసిపల్ కమీషనర్ పర్యటించారు. శివనగర్ కాలనీ సమీపంలో గల నాగుల చెరువుని సందర్శించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో తుఫాన్ కారణంగా ఇబ్బంది లేకుండా 25 మందిని తరలించారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని అందించారు. వారికి అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. అలాగే మున్సిపాలిటీ శివారు ప్రాంతాలలో ఇబ్బందులు ఏర్పడినప్పుడు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక వాహనం తోపాటు టీమ్ ను సిద్ధం చేశారు.

## యానాది, ఎరుకుల, గిరిజనులను ఆదుకోండి

### జాతుల కవి పిన్నిక శ్రీనివాస్ విజ్ఞప్తి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని మైదాన ప్రాంత గిరిజనులైన యానాది, ఎరుకలను, తుఫాన్ కు గురికాకుండా కాపాడాలని, వారికి పునరావాస వెంటనే కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని జాతుల కవి పిన్నిక శ్రీనివాస్,రాచర్ల అనంతు, తోకల రమణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మొండి బండకాలనీ సందర్శించి, గుడా రాలలో నివసించే బుడబుక్కల, దొమ్మర, దాసరి, గంగి రెద్దుల సంచార జాతుల బాధలు తెలుసుకుని భరోసా ని ఇచ్చారు. సంచార జాతులైన నేటికీ గుడారాలలో జీవించే యానాది, ఎరుకల, మొండి బండ, బుడ బుక్కల, వారికి తక్షణ సహాయము క్రింద బియ్యము నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం పునరావాసం కల్పించాలని గుడారాలలో జీవించే వారికి శాశ్వతంగా పక్కా గృహాలు నిర్మించా లని కోరారు.

## మండలాన్ని కమ్ముకున్న తుపాను ప్రభావం



టంగుటూరు మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావం మండలంలోని అన్ని గ్రామాలను కమ్ముకుంది. గత రెండు రోజులుగా ప్రభుత్వ అధికారులు లోతొట్టు ప్రాంత ప్రజలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించి భోజన వసతులను ఏర్పాటు చేశారు. మండలం లోని సముద్ర తీర ప్రాంతాలైన అనంతవరం, ఆలకూరపాడు ఎస్టీలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేశారు. మండలంలోని పొందూరు, జయవరం లోతట్టు ప్రాంతాలు నివసిస్తున్న ఎస్టీలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేశారు. తీవ్రమైన ఈదురుగాలులకు, వర్షాలకు చెట్లు విరిగిపడి రవాణాకు ఆటంకం కలగడంతో వెంటనే అధికారులు స్పందించి వాటిని తొలగించారు. మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేనకుమారి, ఎస్ ఐ వి నాగమల్లేశ్వరావు, పలువురు అధికారులు మండలంలోని అన్ని ముందస్తు జాగ్రత్తలను తీసుకుని ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా మండలంలోని వివిధ శాఖల అధికారులు, సచివాల సిబ్బంది సమిష్టి కృషితో పనిచేస్తున్నారు. మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుండి వర్షానికి, వీదురు గాలులు తాకిడికి విద్యుత్తును నిలిపివేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో గల వాగులు వద్ద, నీటి కుంటలు, చెరువులు, ముసి పాలేరు వద్ద ఎవరు వెళ్లకుండా అధికారులు ప్రత్యేక సిబ్బందిని ఉంచారు. మండల వైద్య సిబ్బంది అక్కడక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల మంగళవారం సాయంత్రం నుండి బయటకు రావటానికి భయపడుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి తీరం దాటనున్న తుఫాను ప్రభావం మండలంపై ప్రభావం చూపు వచ్చిందని మండల ప్రజల అభిప్రాయపడుతున్నారు.

## నీటమునిగిన మొక్కజొన్న పంట

### - పామూరులో నిరుపేద రైతురాలి ఆవేదన



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని అంకాలమ్మ వీధి ఎస్టీ కాలనీకి చెందిన దారబోయిన రమణమ్మ అనే నిరుపేద మహిళా రైతు తుఫాన్ దెబ్బతో తీవ్రనష్టాన్ని చవిచూసింది. విధవురాలైన ఆమెకు జీవనోపాధిగా ఉన్న 1-03 సెంట్ల వ్యవసాయ భూమిలో ఎంతో శ్రమతో మొక్కజొన్న పంటను సాగు చేసింది. పంట పరిపక్వ దశకు చేరుకొని కోయడానికి సిద్ధమవుతున్న వేళ ఆకస్మికంగా కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో పొలం పూర్తిగా నీటమునిగింది. తన కష్టార్జిత పంటను కాపాడాలనే తపనతో రమణమ్మ కోయించి పొలంలోనే ఉంచినా వర్షాల తాకిడికి అవి పూర్తిగా తడిసి పాడయ్యాయి. దాంతో ఆర్థికంగా తీవ్ర నష్టం ఎదురైంది. జీవనాధారం కోల్పోయిన ఆమె ఇప్పుడు ప్రభుత్వాన్ని ఆశగా ఎదురుచూస్తుంది. అధికారులు వెంటనే ప్రత్యక్షమై నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలంటూ విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల్లో భాగంగా పశువులు, గొర్రెలను మార్కెట్ యార్డుకు తరలింపు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: తుఫానును దృష్టిలో పెట్టుకొని కురుస్తున్న భారీ వర్షాల్లో భాగంగా సంతనూతలపాడు సమీపంలోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న షెడ్స్ కు మండలంలోని పలు గ్రామాల్లో గల పసువులు, గొర్రెలను సంరక్షణ నిమిత్తం తరలించారు. మండల స్పెషల్ ఆఫీసర్ పి. శ్రీహరి ఆధ్వర్యంలో దీనిని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ ఎస్ ఎల్. నారాయణ రెడ్డి, ఎంపీడీవో. డి.సురేష్‌బాబు, పశు వైద్యాధికారి డాక్టర్ కే.అనురాధ, మండలంలోని పలు రంగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు కూలిన కుటుంబానికి రూ.10వేలు సహాయం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మిరెడ్డిపల్లె పంచాయతీ ఎస్సీపాలెంలో మంగళ వారం కురిసిన వర్షం కారణంగా రాణమ్మ నివసిస్తున్న ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపి మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్టారెడ్డి టీడీపి నాయ కులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. రాణమ్మకు 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ ఈ సంధర్భంగా రాణమ్మ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, మూలే బాలిరెడ్డి, బాలు ఓబులు రెడ్డి తదితరులు ఉన్నారు



## చెరువును తలపిస్తున్న జగనన్న కాలనీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీలోని రోడ్డు లు చెరువులను తలపిస్తున్నాయి. గంగవరం వెళ్లే దారిలోనే ఎన్టీఆర్ హౌసింగ్ (జగనన్న కాలనీ) లేఔట్ లోనికి వెళ్లే ఎంట్రన్స్ రోడ్డు వద్ద వర్షపు నీరు భారీగా చేరి కాలనీలోకి వెళ్ళేందుకు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, మహిళలు కాలనీలో నుంచి బయటికి రావాలన్నా బయట నుంచి లోపలికి వెళ్లాలన్నా వర్షపు నీటితో కాలనీలోకి వెళ్లేందుకు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై చేరిన వర్షపు నీటిని బయటకు పంపి, కాలనీలోకి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చీమకుర్తి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని గంగవరం లేఅవుట్ ఎన్టీఆర్ హౌసింగ్ (జగనన్న) కాలనీవాసులు కోరుతున్నారు.

## దళితరత్న అంబేద్కర్ రత్న కాటమల చెన్నకేశవకు సన్మానం



కంభం మేజర్‌న్యూస్: షెడ్యూలు కులాలకుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అంబేద్కర్ రత్న కాటమాల చెన్నకేశవరావు ఎస్సీల సమస్యలపై ఆంధ్రప్రదేశ్లో కొన్ని జిల్లాల పర్య టనలో భాగంగా వెస్ట్ గోదావరి జిల్లా నిడదవోలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో రాష్ట్ర సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముందుగా అంబేద్కర్ భవనం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఈ సమావేశంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్లో ఎస్సీలపై జరుగుతున్న దాడులు ఎస్సీల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా దళితరత్న అంబేద్కర్ రత్న కాటమల చెన్నకేశవని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది . అదేవిధంగా ప్రభుత్వం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాలు నిర్మించిన తర్వాత మున్సిపాలిటీ తరఫున పంచాయతీల తరఫున ఆ భవనాలకు పన్ను కట్టమని అధికారులు డిమాండ్ నోటీసులు ఇవ్వడం డిమాండ్ చేయటం అది కరెక్ట్ కాదు కనుక ఈ విషయాలపై ఆ శాఖ మంత్రి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ లకు వినతి పత్రాలు సమర్పించి సమస్యలు పరిష్కార అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వర్షపు నీళ్లను తొలగిస్తున్న పంచాయతీ సెక్రటరీ

పెద్దదోర్నాల. మేజర్‌న్యూస్: నీటిపై పేరుకు పోయిన పాచి, ఈ బజార్ అంతా ఆకుపచ్చ పాచి ముగురునీరే. వర్షానికి నీటికుంటగా మారిపోవడంతో స్పందించిన పంచాయితీ సెక్రటరీ పంచాయతీ కార్మికులతో జెసిబి సాయంతో కాలువతీసి నీటిని కాలువ ద్వారా నీటిని బయటికి పంపారు.



సూర్య
www.suryaa.com



# సహాయక చర్యలకు సిద్ధంగా ప్రభుత్వం

- గిద్దలూరు పట్టణం లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే ముత్తుముల
- మొంథా తుపాను ప్రభావంతో పట్టణ ప్రజలను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం నుంచే గిద్దలూరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించి అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. సగిలేరు పరివాహక ప్రాంతాలైన శ్రీనివాస థియేటర్, పాతాళ నాగేశ్వరస్వామి ఆలయం సమీప ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడి ప్రజలతో మాట్లాడి మొంథా తుఫాన్ పై అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎవరు బయపడొద్దని సహాయక చర్యలకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని సగిలేరు వాగు ఉధృతి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అధికారుల సూచనలతో ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజలకు సూచించారు. ప్రజలకు ఎటువంటి అత్యవసరం ఉన్న తనకు కానీ, అధికారులకు కానీ ఫోన్ చేయాలని తెలిపారు.. అనంతరం పాములపల్లె రొడ్డులోని సారంగపాని వీధిలో మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న వారిని కలిసు కొని, వారి గృహలను పరిశీలించి తక్షణమే అక్కడి నుండి పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. కృష్ణ థియేటర్ లైన్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. 2వ వార్డులోని నరసింహస్వామి మెట్ల సమీపంలో నివాసం ఉంటున్న ప్రజల వద్దకు వెళ్లి పాత మిద్దెలలో నివాసం ఉంటున్న వారిని, పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు ఆదేశించారు..గిద్దలూరు నియోజకవర్గంలో మొంథా తుఫాన్ పరిస్థితులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మండల అధికారులతో మాట్లాడి అన్ని గ్రామాల్లో తుఫాన్ ప్రభావ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు..ఎమ్మెల్యే తో పాటు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ ఈవి రమణ బాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పోలీస్ సిబ్బంది, అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు..



## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణం లోని ఆర్ట్స్ కాలేజ్ లో లోతట్టు ప్రాంత ప్రజలకు ఏర్పటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి నా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ.సందర్భంగా ప్రజలతో కలిసి భోజనం చేసి వారికి మనోధైర్యం కల్పించారు. పునరావాస కేంద్రాల్లో ఉంటున్న బాధితులకు అధికారులు అండగా ఉండాలని తెలిపారు. వారి వెంట జనసేన నాయకులు వెన్నకోట సురేష్ అధికారులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## నందనవనంలో వాగును పరిశీలిస్తున్న ఎంపిడివో

హనుమంతుని పాడు మేజర్ న్యూస్ మండలంలోని 23 పంచాయతీలో అధికారుల ను అప్రమత్తం చేసిన ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొర్లి పొంగాయి బుధవారం నందనవనంలో ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న ఎంపీడీవో మండలంలోని అన్ని గ్రామాలను సచివాలయ సెంటర్లో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా అధికారులకు ఎనిమిది గంటల డ్యూటీ వేసి తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికి సహాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు గ్రామాల్లో పశువుల కాపర్లు గొర్రెల కాపర్లు భారీ వర్షాన్ని తట్టుకునే విధంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతి సచివాలయంలో టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పా టు చేయడం జరిగింది కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రానికి పలువురు తరలింపు

సిఎస్ పురం,మేజర్‌న్యూస్: సిఎస్ పురం పట్టణంలోని ఎస్టీప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాన్ పునరావాస కేంద్రానికి మంగళవారం సమీపంలో నివసిస్తున్న 14మందిని తరలించి వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు.ఈసందర్భంగా పునరావాస కేంద్రంలో భాదితులకు ఆహారం అందించి అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నదని ప్రతిఒక్కరు సురక్షితంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో పునరావాస కేంద్రానికి రావాలని అధికారులు అన్నారు.ఈకార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్,యంపీడీఓ ప్రతాప్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,పంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లికార్తిక్,సిబ్బంది ఉన్నారు.





# పరివాహక ప్రాంతాల్లో నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలోని నల్లమడ (నాగరాజు కాల్వ), తూర్పు తుంగభద్ర కాల్వలు, పరివాహక ప్రాంతాలను జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పరిశీలించారు. మొంథా తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున పంట కాల్వలకు భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. నీటి ప్రవాహంతో పరివాహక ప్రాంతాలలో నివాసముంటున్న గృహాలలోకి వరద నీరు రాకముందే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అత్యంత వేగంగా వారిని తరలించడం ద్వారా పొంచిఉన్న ప్రమాదాన్ని ముందస్తుగా అరికట్టవచ్చన్నారు. నల్లమడ కాల్వలో ప్రస్తుతం 12 వేల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు. ఈ ప్రవాహం మరింత పెరగనుందన్నారు. ఆ కాల్వ గట్లు బలహీనంగా ఉన్న జిల్లెలమూడి గ్రామం, జమ్ములపాలెంలోని బెస్ట్ సైడ్ డ్రైన్, హైదరిపేటలోని నల్లమడ కాల్వలను పరిశీలించారు. కర్లపాలెంలోని ఈస్ట్ తుంగభద్ర కాల్వ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ఆవాస ప్రాంతాలలో ప్రజలను తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదన్నారు. ప్రజలు సురక్షితంగా ఉండడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయన వెంట జలవనరుల శాఖ అధికారి అబూతలీమ్, ఉపకార్య నిర్వాహక ఇంజినీర్ ఇంకొల్లు ధనలక్ష్మి, జేఈ సునీత, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయం



బాపట్ల, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయని మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ అన్నారు.తీర ప్రాంత గ్రామాల ప్రజలతోపాటు వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కూడా అధి కార యంత్రాంగంకు సహకరించాలి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముందస్తు చర్యలతో జిల్లా ప్రజలను అప్రమత్తం చేయాలి. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించి ఆస్తి, ప్రాణ నష్టాలు లేకుండా అధికార యంత్రాంగం కృషి చేయాలి. అత్యవసరమయ్యి బయటకు వచ్చే సమయాలలో అధికారులకు సమాచారం ఇచ్చి బయటికి రావాలిన్నారు. భారతీ య జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు.

## బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: ముత్తాయపాలెం గ్రామ సచివాలయం ఎదు రుగా పొలాల్లో ఉంటున్న బాతులు త్రిప్పే కుటుంబాన్ని గమనించి వారిని పునరావాస కేంద్రానికి రమ్మని కోరగా నిరాకరించడం తో పోలీస్ వారి సహాయం తో వారిని సచివాలయం నాకు తరలించడం జరిగింది.

# వానా గాలికి లెక్కచేయని పోలీస్ సేవా స్ఫూర్తి!



పామూరు, మేజర్‌న్యూస్: మొంథా తుపాను ముప్పు మేఘాల మధ్యలో ప్రజల భద్రత కోసం పామూరు పోలీసులు ధైర్యంగా రంగంలోకి దిగారు. వర్షాలు ఉధృతంగా కురుస్తున్న వేళ గాలులు విరుచుకుపడుతున్నా సీఐ ఎం భీమా నాయక్, ఎస్ఐ టి. కిషోర్ బాబుతో కలిసి గ్రామాలకు చేరు కుని ప్రజలను రక్షించేందుకు క్షణం ఆలస్యం చేయలేదు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో 13మందిని సురక్షిత ప్రదేశమైన అంగన్‌వాడీ కేంద్రానికి తరలించారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, నీరు చేరిన ప్రదేశాల్లో తిరగకూడదన్నారు.పోలీసులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్న తీరు చూసి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తుపానులోనూ మాతో ఉన్న పోలీసుల సేవా స్ఫూర్తి మరువలేనిది అని స్థానిక పెద్దలు అభినందించారు.

**ప్రజల భద్రతే ప్రాధాన్యం: సిఐ**

మొంథా తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేవరకు ప్రతి గ్రామ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తాం. ప్రజల ప్రాణాలకు ఎటువంటి ముప్పు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అని సీఐ ఎం భీమా నాయక్ తెలిపారు.

# అలుపెరగని సూర్యుడు చంద్రబాబు

కార్యకర్తలు సేవకులుగా పని చేయాలి

తుఫాన్ ప్రభావంగా ప్రజలకు ముందస్తుగా రేషన్ పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంతో అధికారులను ప్రజాప్రతినిధులను కార్యకర్తలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగు సూచనలు సలహాలు ఇస్తూ తుఫాన్ ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా దర్శి పట్టణం లో ముందస్తుగా రేషన్ దుఃఖనం నందు దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రేషన్ పంపిణీ చేశారు. ఈసందర్బంగా గొట్టిపాటి లక్ష్మీ ముందస్తు గా రేషన్ పంపిణీ చేయటం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్‌కళ్యాణ్, పౌర సరఫరా శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. రేషన్ తీసుకున్న ప్రజలు ఈ తుఫాన్ దృష్ట్యా ముందుగానే మాకు రేషన్ సరుకులు అందించి నందుకు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దర్శితహసీల్దార్ ఎమ్. శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమిషనర్ వై. మహేస్వరరావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, సంగు చంద్ర, కనకం సైదా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: టిడిపి నాయకులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా సురక్షితంగా ఉండి తగుజాగ్రత్తలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,నాయకులు ప్రజలకు సూచించారు.కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు మంగళవారం మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ ఎస్టీకాలనీ సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ కాలనీవాసులు పూరిఇళ్లలో ఉండవద్దని తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్నందున భారీవర్షాలు కురుస్తున్నాయని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ప్రజలు అప్రమత్తంగా తుఫాన్ పట్ల తగుజాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండాలని అవసరమైన పక్షంలో తమకు అధికారులకు సమాచారం ఇవ్వాలని టిడిపి నాయకులు ప్రజలకు సూచించారు.అదేవిధంగా మండలంలో పలుగ్రామాలలో నాయకులు అధికారులు పర్యటించి ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి చెరువులు కల్వర్టులు పరిశీలించారు.ఈకార్యక్రమంలో బొబ్బూరిరమేష్,డిప్యూటీ యంపీడిఓ రమణయ్య,పిఎసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, గ్రామటిడిపి అధ్యక్షుడు ఇసుకపల్లి తిరపతయ్య,యస్సీనాయుడు, పఠాన్ ఖాజా,చాంద్,రాజశేఖర్, స్థానికులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన తెదేపా నేతలు





కనిగిరి ,మేజర్ న్యూస్ :మొంతా తుఫాను నేపథ్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ నేతృత్వంలో 1,5,8,11,13,20 వార్డులలో టీడీపీ నాయకులు విస్తృతంగా పర్యటించారు .వార్డులలో డ్రైనేజి పారుదల సక్రమంగా లేని విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పారిశుధ్య కార్మికుల చేత మురుగు కాలువలు శుభ్రం చేయించారు .అలాగే 8 వార్డులో లోఓల్టేజి సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపారు. శంఖవరంలో రహదారులపై వర్షం నీరు ఆగడంతో విషయాన్ని ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లి జేసిబి సహాయంతో నీరు నిల్వ లేకుండా సమస్యను పరిష్కరించారు .ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్ ,టీడీపి నాయకులు గుడిపాటి ఖాదర్ , బుల్లా బాలబాబు, నాగ, రీటా ఫయాజ్ ,రహిమాన్, ముకుంద, నరసింహస్వామి, తాజుద్దీన్, ధనలక్ష్మి, ఫాతిమా తదితరులు ఉన్నారు.



## ఇంటర్నేషనల్ జపాన్ షిటీరియో కరాటే పోటీల్లో పొదిలి విద్యార్థుల ప్రతిభ

అభినందించిన కమిషనర్ నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్ : కరాటే మాస్టర్ ప్రభాకర్ ఆదివారం మంగళగిరిలో ఏర్పాటుచేసిన 16 వ ఇంటర్నేషనల్ జపాన్ సిటరియో కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పొదిలి కి చెందిన కరాటే మాస్టర్ వడ్డే వేణు విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారు . వారి లో సాయి ప్రతీక్ బ్లూ బెల్ట్ అండర్ 15 విభాగం లో కట విభాగం లో వెండి, కుమితే విభాగం లో బ్రోనజ్ పతకాలు సాధించారు. ఎస్ కీర్తిక బ్లూ బెల్ట్ అండర్ 12 విభాగంలో కథ విభాగం లో వెండి, కుమితే లో బ్రోనజ్ , వంశీ అండర్ 12 కటా విభాగం లో గోల్డ్, ప్రజుల్ యెల్లో బెల్ట్ అండర్ 12 కేటగిరీ లో సిల్వర్ పతకం , అన్సుల్ ఎలోబెల్ట్స్ అండర్ 14 కేటగిరీ లో కట విభాగం లో బ్రోనజ్ మరియు కుమితే విభాగంలో సిల్వర్, షేక్ అరిజ్ 15 సంవత్సరాల కేటగిరీలో కథ మరియు కుమితే విభాగంలో బంగారు పతకాలు, షేక్ రఫీక్ యెల్లో బెల్ట్ అండర్ 18 సంవత్సరాల కేటగిరీలో కట విభాగం లో సిల్వర్ మరియు కుమితే విభాగంలో బ్రాంజ్, షేక్ సమీర్ ఓపెన్ కేటగిరీ లో కథ విభాగంలో సిల్వర్ మరియు కుమితే విభాగంలో బ్రోనజ్ పథకాలు సాధించారు. సోమవారం విద్యార్థుల ప్రతిభ తెలుసుకున్న మునిసిపల్ కమీషనర్ కే.ఎల్ నారాయణ రెడ్డి విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులకు కరాటేలో ప్రోతహించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## భైరవకోన జలపాతం ప్రమాదకర ప్రవాహం: సిఐ



సీఎస్ పురం,మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన నందు మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షానికి జలపాతం తీవ్ర ఉగ్రరూపంతో ప్రమాదకరంగా ప్రవహిస్తున్నట్లు భక్తులు పర్యాటకులు ఎవరూ భైరవకోన పరిసర ప్రాంతాలకు సమాచారం ఇచ్చేవరకు రావద్దని పామూరు సిఐ భీమానాయక్ తెలిపారు. మంగళవారం భైరవకోన జలపాతం ఉధృతంగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న సమాచారం తెలుసుకుని భైరవకోన వెళ్లి జలపాతం వద్ద పరిస్థితిని అదేవిధంగా భైరవకోన వెళ్లే రహదారిపై కల్వర్టుల వద్ద నీటిప్రవాహం పరిశీలించారు. ఈసందర్భంగా దేవస్థానం సిబ్బంది పోలీసులు నిరంతర పర్యవేక్షణతో భైరవకోన పరిసర ప్రాంతాలకు ప్రజలు రాకుండా కఠినంగా వ్యవహరించాలని అవసరమైన పక్షంలో ఎక్కువ సిబ్బందిని పంపిస్తామని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని దేవస్థానం సిబ్బందికి సూచించారు.ఈసందర్భంగా అత్యంత ధైర్యసాహసంగా వర్షాన్ని జలపాతం ఉగ్రప్రవాహాన్ని లెక్కచేయకుండా పరిస్థితిని పర్యవేక్షించిన సిఐ భీమానాయక్ కృషిని పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో సిఐ భీమానాయక్ వెంట పోలీసులు, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.



# శివరాజ్‌నగర్ వద్ద కూలిన భారీ వృక్షం

శివరాజ్ నగర్ వద్ద కూలిన భారీ వృక్షం.

జెసిబి సాయంతో తొలగించిన భారీ వృక్షం

నేను సైతం తుఫాన్ సహాయక చర్యలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి మేజర్ న్యూస్. ముంతా తుఫాన్ ప్రభావంతో భారీగా వీచిన బలమైన గాలులతో దర్శి కురిచేడు రోడ్ లో శివరాజ్ నగర్ వద్ద భారీ వృక్షం నేలకొరిగింది భారీ వర్షం పడిపోవడంతో ఆ రోడ్లో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరు జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శివాజీ నగర్ వద్ద రోడ్డుకు అడ్డుగా పడ్డ భారీ వృక్షాల



విషయాన్ని సోషల్ మీడియా ద్వారా సంచారం అందుకున్న దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి మంగళవారం సాయంత్రం శివరాజ్ నగర్ కు చేరుకొని, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, దగ్గరే ఉండి జెసిబి లతో రోడ్డుకు అడ్డుగా పడ్డ చెట్లను తొలగించారు. సమాచారం అందుకున్న వెంటనేడాక్టర్ లక్ష్మి అక్కడికి చేరుకొని సహాయక చర్యల్లో నేను సైతం అంటూ పాల్గొనడంతో గ్రామస్తులు డాక్టర్ లక్ష్మికు కృతజ్ఞతలు తెలిపారు.





## 'మొంథా' బీభత్సం

మొదటి పేజీ తరువాయి

తుఫాను సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా ప్రత్యేక అధికారిగా జిల్లాలో పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగానికి సపోర్ట్‌గా ఇక్కడికి రావడం జరిగిందన్నారు. మంత్రితో కలసి పలు గ్రామాల్లో పర్యటించి ఇక్కడి పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారులను సముద్రంలోకి వేటకు వెల్లకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి భోజనం, తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదో పరిశీలించామన్నారు. మంత్రి వెంట ఆర్‌డిఓ లక్ష్మీప్రసన్న, మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.















# బర్లీ పొగాకు రైతుకు తీవ్ర నష్టం

దర్శి, మేజర్‌న్యూస్:తుఫాన్ ప్రభావంతో దర్శి నియోజకవర్గం లో మంగళవారం భారీ వర్షాలు కురిసాయి. పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. మండలంలో బర్లీ పొగాకు తీవ్రంగా దెబ్బతింది. సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్ల ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఇప్పటివరకు మండలంలో వివిధ గ్రామాల్లో 1600 ఎకరాలలో బర్లి పొగాకును రైతులు సాగు చేశారు . ప్రస్తుతం బర్లీ పొగాకు వివిధ దశలోనే ఉంది. ప్రస్తుతం సుమారు ఆయా గ్రామాలలో 600 ఎకరాల వరకు బర్లీ పొగ తోటలు దెబ్బతిన్నాయి. బసిరెడ్డిపల్లి వెంకట చలం పల్లి తానా చింతల పోతవరం అబ్బాయి పాలెం చందలూరు, మరి కొన్ని గ్రామాల్లో బార్లీ పొగాకు పూర్తిగా దెబ్బతింది. పొగ తోటలలో వర్షపు నీరు నిలబడింది. బుధవారం కూడా భారీ వర్షం కురిస్తే తీవ్రస్థాయిలో రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. పొగ తోటలను దర్శి ఏ డి ఏ బాలాజీ నాయక్ మండల వ్యవసాయ అధికారి రాధా పరిశీలించారు. పొగాకు రైతులకు వ్యవసాయ అధికారులు పలు సూచనలను సలహాలను తెలియజేశారు. ఎస్.టిలను పునరావాస కేంద్రాలుకు తరలించిన సి. ఐ విషయం తెలిసి వెంటనే స్పందించి పునరావాస కేంద్రాలకు తరలించిన సీఐ రామారావు. ముండ్లమూరు మేజర్ న్యూస్. ముండ్లమూరు సమీపానగల చిలుకలేరు వాగు ఒడ్డున బొగ్గు పట్టిలు కాలుస్తూ 10 కుటుంబలు పాకలు వేసుకుని అక్కడ నివసిస్తున్నాయి. విషయం తెలుసుకున్న దర్శి సీఐ వై రామారావు వెంటనే స్పందించి దర్శి నుండి ముండ్లమూరుకు హుటాహుటిన వచ్చి పది కుటుంబాలను జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉండటం తో ముందస్తు చర్యల్లో భాగంగా చిలకలేరు వాగు పక్కన తాత్కాలిక పాకలు లలో 10 ఎస్టీ లఉండటం తో , వారిని సురక్షితమైన జడ్పీ హైస్కూల్ లోకి తరలించారు. ఈ కార్యక్రమం దర్శి సిఐ వై. రామారావు, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, పోలీస్, రెవిన్యూ సిబ్బంద పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ గండిని పూడుస్తున్న ఎంపిడివో,ఉద్యోగులు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలం కురిచేడు మండలం మధ్యగల గుండ్ల కమ్మ వాగుపై రైతు లునిర్మించుకున్న రైతు వారిదికి రెండు రోజులుగా కురుస్తున్న భారీ రెండు రోజులుగా కురుస్తున్న భారీ తుఫా ను వర్షానికివర్షానికి గండిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న త్రిపురాంతకం మండల పరిషత్ అధి కారులురాజకుమార్. మురళి ఎంఆర్‌ఓ కృష్ణమోహన్ టిడిపి నాయకులునాగార్జునసాగర్ టిడిపి నాయకులుప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ డి చలమయ్య గ్రామ సర్పంచ్ దర్శి రాధాకృష్ణమూర్తి గ్రామ కార్యదర్శి శ్రీని వాసులు మరికొందరు సచివాలయం ఉద్యోగ సిబ్బంది గుండ్లకమ్మ వాగు నీటి ప్రవాహాన్ని పక్క కు తప్పించేందుకు జెసిబితో పనులు చేప ట్టారు. కురిచేడు మండల రైతులు సొంత నిధుల తో నిర్మాణం చేశారు అందుకు ఏ ప్రభుత్వం ఆర్థికం గా చేయూతనివ్వలేదు ప్రస్తుతం ఈ వర్షానికి గండి పడటంతో రైతు వారధి దెబ్బతి నకుండా ముందు జాగ్రత్తగా ప్రజల సౌకర్యార్థం త్రిపురాంతకం మండల నాయకులు అధికా రులు స్పందించి రాకపోకలకు ఎలాంటి అంత రాయం లేకుండా నీటి ప్రవాహాన్ని తప్పించారు ఈ విషయంలో త్రిపురాంతకం అధికారులు నాయకులకు ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## ఇళ్లల్లో నుంచి బయటకు రావొద్దు: సిసోడియా

మొదటి పేజీ తరువాయి

తుఫాను దృష్ట్యా ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని సీనియర్ ఐఏఎస్ అధికారి, జోనల్ స్పెషల్ ఆఫీసర్ ఆర్.పి.సిసోడియా ప్రజలకు చెప్పారు. మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన కొత్తపట్నం



మండలం పల్లెపాలెంలో పర్యటించారు. తీర ప్రాంతంలోని పరిస్థితి, చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించారు. స్థానికులతోనూ ఆయన మాట్లాడారు. తుఫాను దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని, మరో 24 గంటలపాటు ఇళ్లలోనే ఉండాలని ఆయన సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పి.డి. నారాయణ, లైజనింగ్ ఆఫీసర్ కళావతి, ఎంపీడీవో శ్రీకృష్ణ, తహసిల్దార్ శాంతి, అధికారులు ఉన్నారు.





## జోరువానలో డిజె సుడిగాలి పర్యటన

మొదటి పేజీ తరువాయి



వర్మ హొటల్ సమీపంలో ఉన్న డివైడర్‌ను పగులగొట్టి వర్షం నీటిని పోతురాజు మేజర్ కాలువలోకి మళ్ళించడం జరిగింది. సుజాత, సమతానగర్లలో చేరిన వర్షం నీటిని తొలగించారు. ప్రజల భద్రత, ప్రజా సౌకర్యం దృష్ట్యా తక్షణం అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు సూచించారు. వర్షాల ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ, పోలీస్ శాఖ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనూ పోలీస్ కంట్రోల్ రూమ్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను వెంటనే సమాచారం తెలియజేయాలని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్, సోనియా గాంధీ నగర్, శ్రీరామ్ కాలనీ, నేతాజీనగర్, పోతురాజు కాలువ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. నేతాజీనగర్‌లో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని, జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సూచించారు.

## ద్విచక్రవాహనంపై నుంచి పడి ఇరువురికి గాయాలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో నాగులవరం నుండి కుందుర్తి వస్తున్న ఇరువురు యువకులు వర్షం కారణంగా రోడ్డు మార్జిన్ అర్థం కాక ద్విచక్ర వాహనం బోల్తా పడింది విషయం తెలుసుకున్న సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ వెంటనే స్పందించి ఘటనాస్థలికి చేరుకొని బాధితులను ఆటోలో సంతమాగులూరు ప్రభుత్వ వైద్యాలకు తరలించారు బాధిత యువకులు కుందుర్రు ఎస్టీ కాలనీకి చెందిన వారిగా తెలిసింది








# హాస్టల్‌ను సందర్శించిన అధికారుల బృందం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని మూడు హాస్టలను మండల సైక్లోన్ ప్రత్యేక అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో ఎస్ సత్యం, ఎంఈఓలు సిబ్బందితో కలిసి మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు బీసీ హాస్టల్లు, ఒక ఎస్సీ హాస్టల్ను సందర్శించి హాస్టల్ లోని స్థితిగతులను, వాష్ రూమ్స్ ను పరిశీలించి అన్ని భవనాలు కూడా అద్దె భవనాలలో నిర్వహిస్తుండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా బీసీ గర్ల్స్ హాస్టల్, ఎస్సీ హాస్టల్లో విద్యార్థుల నమోదుకు సరిపడే వాష్రూమ్స్ లేకపోవడం ప్రాముఖ్యంగా ఎస్సీ బాయ్స్ హాస్టల్లో 136 మందికి రెండు మాత్రమే, వాష్ రూమ్స్ ఉండి, కొరత ఉండటంతో విద్యార్థులు బయటికి కూడా వెళ్తారని తెలియజేయడంతో అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రతినెల సుమారు 17వేల మేర అద్దె చెల్లిస్తూ అరకొర బిల్డింగ్లలో హాస్టల్లో నిర్వహించడం పట్ల హాస్టల్ సంక్షేమ అధికారులను అడగగా, బిల్డింగులు ఏవి దొరక్కపోవటం అంతేకాకుండా గతంలో ఉన్న సంక్షేమ అధికారులు కూడా ఇక్కడే నిర్వహించడంతో అవే కొనసాగిస్తూ, పై అధికారులకు సమాచారం అయితే అందజేశామని తెలియజేశారు. కొంతమంది విద్యార్థులను తమ తల్లిదండ్రులు తుఫాను కారణంగా ఇళ్లకు తీసుకువెళ్లారని, వారిని భద్రంగా ఇళ్ల వద్దకు చేర్చామని, అలాగే మిగిలిన దూర ప్రాంత విద్యార్థులకు ఇక్కడే వసతిని కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నామని సంక్షేమ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ లు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.



## పునరావస కేంద్రాన్ని పరిశీలించిన కూటమి నాయకులు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ముంచుకు వస్తున్న తుఫాన్ తో మండలంలోని ప్రజలకు ఎలాంటి నష్టం జరగకూడదు అని రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల్ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు తో అనగాని శివప్రసాద్ సూచనలతో ముందస్తు గా లోతట్టు ప్రాంతంలో నివాస ముండే ప్రజలను తూర్పు పాలెం గ్రామ పంచాయతీ లోని స్కూల్లోకు తరలించారు. మంగళవారం మండల తహసిల్దార్ సిహెచ్ పద్మావతి, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు,,రేపల్లె నియోజకవర్గ టిడిపి పొలిటికల్ మేనేజర్ పూషడపు. కుమారస్వామి, జనసేన రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కర్ రావు , బీసీ నాయుకులు దివి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పూషడుపు రామకృష్ణ, మత్తి పవన్ కృష్ణ , యడం సీతారామయ్యులు పునరావస కేంద్రాన్ని పరిశీలించి వారికి అధికారులు అందిస్తున్న సదుపాయాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు.



## ఎంపిటిసి చొరవతో పది చేతిపంపులకు మరమ్మతులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులను గ్రామ ఎంపీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు శాసనసభ్యులు,రాష్ట్ర మాజీ మంత్రి ఆనందబాబు సూచనల మేర ఉపయోగంలో లేని పంపులను మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో విద్యుత్ సప్లై ఉండకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఉంటుందని,ప్రజల ఉపయోగం కొరకు చేతిపంపులతో నీరు ఉపయోగించుకునే విధంగా ఉండాలన్న ఉద్దేశంతో చెడిపోయిన పది చేతి పంపులను మరమ్మత్తులు చేయించానని తిరుపతి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు రాయన ప్రసాదరావు,మండవ రామ కోటేశ్వరరావు,సొసైటీ డైరెక్టర్ సోమశేఖర్,రావూరి నవీన్,చిరుమూరి రఘు,టిడిపి నాయకులు ప్రతి ఒక్కరూ తుఫాను సందర్భంగా శ్రద్ధ వహించి గ్రామంలో సేవలందించారని తిరుపతి బాబు తెలిపారు.

## తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జరుగుమల్లి, మేజర్ న్యూస్: తుఫాన్ ప్రభావంతో వర్షం కుంభ వర్షం పడటంతో చెరువులు కుంటలు నిండిపోయాయి అంతేకాక ఉప్పు వాగు నల్ల వాగు దిగి రోడ్డు మీదకి వర్షపు నీరు చేరాయి దీంతో రాకపోకలకు వాహనాలకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఈ తుఫాన్ ప్రభావం కల్పిం చింది లోతు ప్రాంతాల గ్రామాలైన జరుగుమల్లి వావిలేటిపాడు చింతలపాలెం నందనవనం కే బిట్రగుంట గ్రామాలను మండల రైన్ అధికారి ప్రార్ధసారథి సందర్శిం చారు. వీరితోపాటు ఈ తుఫాను ప్రభావంతో అధికారులతో టీం గా ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టడం జరిగిందన్నారు ఈ తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు ఇబ్బందికి కలగకుండా తుఫాన్ సెంటర్లను ఏర్పాటు చేశారు అయితే మంగళ వారం నుంచి తెల్లవారు జాము నుంచి కురిసిన వర్షం సాయంత్రం దాకా ఎడతెడపడకుండా ఈ వర్షం కురవడంతో పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరినాయి అంతేకాక గ్రామాల రోడ్డు మీదకి వర్షపు నీరు చేరాయి కే బిట్రగుంట చెరువు ఈ వర్షంతో నిండిపోయినట్టు అధికారులు సందర్శించారు వీరితోపాటు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ఎమ్మార్వో పి మురళి పంచాయతీరాజ్ ఏఈ శేషగిరిరావు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జాన్సం రాజ్ అగ్రికల్చర్ ఏవో కాశీ విశ్వనాథ్ అధికారులు కలిసి లోతట్టు ప్రాంత ప్రజలు తుఫాన్ ప్రభావం ఈ రెండు రోజులు జాగ్రత్తలు తీసుకోవాలని కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## రహదారులపై నీటిని బయటకు పంపుతున్న ఎంపిపి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంపట్నంలోని రహదారులు, డొంకలు నీట మునిగాయి. ఈ ప్రభావంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో మంగళవారం ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు వర్షం, గాలులు సైతం లెక్కచేయకుండా గ్రామంలో పర్యటించి ఎక్కడెక్కడ వర్షపు నీరు అధికంగా నిలిచి ఉన్నాయోనని పరిశీలించారు. ఈ మెరకు ఆయన నిజాంపట్నం ఎస్టి కాలనీలోనే ఏకలవ్య విగ్రహం వద్ద నుండి రహదారి ప్రక్కనే కాల్వలుతోవి నిలిచి ఉన్న నీటిని బయటకు పంపే ఏర్పాటు చేశారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందువల్ల ప్రజలు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, నెంబర్లు అక్క రాజు, పార్క్ మేస్త్రి ,భాష, శ్రీను, పండు, తదితరులు ఉన్నారు.

## సప్లయ్ చానల్ నీటికాలువకు మరమ్మతులు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్‌పురం చెరువుకు డొక్కలవాగు నుండి వచ్చే సప్లయ్ ఛానల్ వద్ద నీరులీకేజీ కాకుండా ఇసుకబస్తాలు వేసి చెరువుకు వచ్చేలా స్వయంగా నీటిసంఘం చైర్మన్ తోటరామయ్య ప్రత్యేకచర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు డొక్కలవాగు నుండి అధిక నీటి ప్రవాహం ఉన్నందున సప్లయ్ ఛానల్ వద్ద లీకేజీలు లేకుండా సక్రమంగా చెరువుకు నీరువచ్చేలా వృధాగా పోకుండా లీకేజీలకు ఇసుకబస్తాలు వేసి ముందస్తుగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో తోట రామయ్య,రాయినివెంకటేశ్వర్లు, బి.తిరపతయ్య, మురళి,రామకృష్ణ పలువురు రైతులు ఉన్నారు.



## ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావం వలన మండలంలోని ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తం గాఉండి చర్యలు చేపట్టాలని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మితో కలిసి సమావేశం నిర్వహించారు. మండలంలోని ఎన్ని పునారవాస కేంద్రాలు ఏర్పాటు చేశారని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 449 మందిని వాటిలో తరలించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధ్యం లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపసర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, నెంబర్లు అక్క రాజు, పండు, భాష, శ్రీను ,పాల్గొన్నారు.

## తుపాను సమయంలో అప్రమత్తంగా ఉండాలి





కనిగిరి, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ దృష్ట్యా పట్టణ ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ శ్రీ పి.కృష్ణ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున,రాత్రి వేళల్లో ఎవ్వరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం చార్జింగ్ లైట్లు, కొవ్వొత్తులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, విద్యుత్ బోర్డు ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.పట్టణంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో వెంటనే స్పందించేందుకు మునిసిపల్ మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు మునిసిపల్ కాల్ సెంటర్ లేదా హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని తెలిపారు ( 9700727807/ 7893114370). మునిసిపల్ కార్యాలయం మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లవచ్చని కమిషనర్ తెలిపారు.

## తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలి: ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మొంతా తుఫాను తీవ్రంగా విజృంభిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, గాలి వానలు కొనసాగుతున్నాయి. సముద్ర తీర ప్రాంతాలు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ భద్రత కోసం పునరావాస కేంద్రాలకు లేదా సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయి. తుఫాను తీవ్రత తగ్గేవరకు ప్రజలు ఇంటి బయటకు రావద్దని, ప్రభుత్వ సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన పునరుద్ఘాటించారు. తీరప్రాంత ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ యంత్రాంగం సూచనలను పాటించాలని అన్నారు. ఇంతటి సంక్షోభ సమయంలో ప్రజల రక్షణ కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్న అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## తుఫాన్ తగ్గేవరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల తహసీల్దార్ కార్యాలయంలో తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందని సూచించారు. పురాతన భవనాలలో ఉండకూడదని తెలిపారు. సురక్షిత ప్రాంతంలో ఆశ్రమం పొందాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని కోరారు. తగు జాగ్రత్త లు తీసుకొని సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలిఅని తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. తహసీల్దార్ సి.హెచ్. అశోక్ కుమార్ రెడ్డి, ఎస్సై వి. మహేష్, ఎంపీడీవో నాసర్ రెడ్డి తదితర శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.





## ఇండియా మారిటైం వీక్‌లో ఛైర్మన్ దామచర్ల సత్య

సూర్యప్రతినిధి, ఒంగోలు

ముంబైలోని NESCO ఎగ్జిబిషన్ సెంటర్‌లో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇండియా మారిటైం వీక్–2025లో రాష్ట్రం మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. Sailing Through Andhra - The Future of Maritime Investments అనే థీమ్‌తో రాష్ట్ర సెషన్‌ను రహదారులు మరియు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాలు, అభివృద్ధి మైలురాళ్లు, పెట్టుబడి అవకాశాలను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'ఏపీ స్టేట్ పావిలియన్' ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ దిశలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఆలోచనలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి ఈ వేదిక ఒక గొప్ప అవకాశంగా నిలిచిందన్నారు. 100కు పైగా దేశాలు, 500 ఎగ్జిబిటర్లు, రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడి అవకాశాలు కలిగిన ఇండియా మారిటైమ్ వీక్ 2025లో ఆంధ్రప్రదేశ్ తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది.




## నల్లమడ కాల్వను పరిశీలించిన సిసోడియ, కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత జోళి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ పరివాహక ప్రాంతం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు. తుపాను తాకిడికి ప్రజలు, పశువుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగరాదని, ఆస్తి నష్టాన్ని తగ్గించాలని దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి సిసోడియా చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా చక్కని ప్రణాళికతో ముందుకు సాగడంపై అభినందించారు. పంట కాల్వల ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా చూడాలన్నారు. తుపానును ఎదురుకోవడానికి సమగ్ర ప్రణాళికతో ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లాలో చేపడుతున్న సహాయక కార్యక్రమాల గురించి వివరించారు. 30 ప్రధాన కాల్వలు, 42 మధ్యస్థ కాల్వలు జిల్లాలో ఉండగా, 103 గ్రామాలను తాకుతూ ఆ కాల్వలు వెళు‌తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 440 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,664 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ఆయన వెంట జల వనరుల శాఖ జిల్లా అధికారి అబూతలీమ్, జెఈ సునీత, తదితరులు ఉన్నారు.



# సమన్వయంతో పని చేద్దాం

**ప్రభుత్వం యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధం**

**పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలింపు**

**కలెక్టర్, జెసిలతో సమీక్షించిన మంత్రి డాక్టర్ స్వామి**





ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధమై ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన వర్షాల దృష్ట్యా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ శాఖలను సమన్వయం చేస్తూ 24 గంటలూ పనిచేసేలా ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూం ద్వారా జిల్లా యంత్రాంగం పనిచేస్తున్న తీరును కలెక్టర్ పి.రాజాబాబు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అధికారులతోనూ మంత్రి సమీక్షించారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలిసి విలేకరులతో మంత్రి మాట్లాడారు. గత తొమ్మిది రోజుల నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందించారు. మరో రెండు రోజులపాటు ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని మంత్రి కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 65 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 2900 మందిని వాటిలోకి తరలించినట్లు చెప్పారు. వీరికి అవసరమైన అల్పాహారం, భోజనం, ఇతర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితిని అధికారులు నిరంతరం నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం జరగరాదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సైతం సచివాలయంలోని ఆర్టిజిఎస్ సెంటర్ నుంచి మంత్రులు, ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించినట్లు తెలిపారు. అధికారులు తీసుకునే నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి చెప్పారు.

కంట్రోల్ రూం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి పరిష్కరించిందన్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలితే వెంటనే పరిస్థితిని చక్కదిద్దినట్లు వివరించారు. ముందు జాగ్రత్తగా ప్రజలకు క్యాండిల్స్, అగ్గిపెట్టలను, ఆహార సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. దురుద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేసే వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అలాంటి సమాచారాన్ని నమ్మవద్దని, గ్రామ, వార్డు సచివాలయం ప్రామాణికంగా వాస్తవ క్షేత్రస్థాయి పరిస్థితిని జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు తెలియజేస్తుందని ప్రకటించారు. తాగునీరు, పారిశుధ్యం విషయంలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిస్థితి చక్కబడినట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించే వరకూ ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు, బాలింతలకు, చిన్నారులకు అవసరమైన పోషకాహారాన్ని, ఔషధాలను అందిస్తున్నట్లు చెప్పారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వలన మరింత నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేదన్నారు. ఫలితంగా నీళ్లు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. ఒంగోలు నగరంలో 30 లోతట్టు కాలనీలను గుర్తించామన్నారు. కోస్తా మండలాల్లో 10 లోతట్టు ఆవాస ప్రాంతాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభావిత ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. మరో రెండు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.







# ప్రజల భద్రతే మన కర్తవ్యం

**పునరావాస కేంద్రాల్లో ప్రజలతో గొట్టిపాటి లక్ష్మి**

**నాయకులతో కలిసి పొలాలు, వాగులు పరిశీలన**

దర్శి, మేజర్‌న్యూస్: తుపాను ప్రభావంతో ప్రజలను రక్షించే బాధ్యత అందరిదని, అప్రమత్తతతో వ్యవహరించాలని అధికార యంత్రాంగానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాలిచ్చారు. భారీ వర్షంలో నియోజకవర్గంలో పర్యటించిన ఆమె పునరావాస కేంద్రాల్లో ప్రజల యోగక్షేమాలపై అరా తీశారు. దర్శి, కురిచేడు మండలాధికారులతో చర్చించారు. శివరాజ్ నగర్ వద్ద భారీ వృక్షం కూలిన నేపథ్యంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. కురిచేడు – త్రిపురాంతకం మండలాల మధ్య తెగిన వారధిని పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన వారధికి మర్మతులు చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల కార్యాలయాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఆ గ్రామాల్లోని పరిస్థితుల పునరావాసం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు పడకుండా చూడాలని సంబంధం శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రెవిన్యూ పోలీస్ శాఖల అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేసి ఇబ్బందులు తరతకుండా చర్యలు చేపట్టాలని కోరారు. శివరాజ్‌నగర్ వద్ద భారీ వృక్షం నేలకొరిగి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలిసిన డాక్టర్ లక్ష్మి వెంటనే అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో చెట్టును తొలగించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండలం తుఫాన్ స్పెసల్ ఆఫీసర్ ఎ.గాయత్రి, తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, ఎస్ఐ మురళి, ఎంపీడీఓ కె.కల్పన, మున్సిపల్ కమిషనర్ మహేష్, మండలంలోని ఆర్.డబ్ల్యూ.ఎస్, విద్యుత్తు, ఆర్అండ్‌బి అన్ని శాఖలా అధికారులు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఎయంసి చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





# అపాయకర ప్రాంతాల్లో అధికారుల పర్యటన, చర్యలు







కొమరోలు, మేజర్‌న్యూస్: మోంథా తుఫాను కారణంగా మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో మంగళవారం నాడు మండల సైక్లోన్ ఆఫీసర్ ఆర్ ఐ ఓ ఆంజనేయులు, ఎంపీడీవో ఎస్ సత్యం, తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి, ఎస్సై జె నాగరాజు ల బృందం సిబ్బందితో కలిసి మండలంలోని ప్రమాదకర అపాయకర ప్రాంతాలన్నిటిని సుడిగాలి పర్యటన చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బాదినేనిపల్లి సురావారిపల్లి గ్రామాలకు సమీపంలో ప్రవహించే పులివాగు ద్వారక చర్ల వద్ద ప్రవహించే నల్లవాగు అలీనగరం ప్రాంతం నుండి వచ్చే మధవ వాగు లను ముందుగా పరిశీలించి ఎక్కడైతే ప్రవాహ ఉధృతి ఎక్కువగా ఉందో అక్కడ రాకపోకలు లేకుండా రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ మూడు శాఖల సిబ్బందిని షిఫ్ట్ డ్యూటీలు వేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రధానంగా ఈ వాగుల వెంబడి మంగళవారం సాయంత్రం వరకు కూడా అతి అపాయకర పరిస్థితి లేనప్పటికీ, రాత్రి కురిసే వర్షంతో ఏమాత్రం పరిస్థితులు మారిన ఇబ్బందికరంగా తయారవుతుందన్న ఆలోచనతో, వాగుల వద్ద ముళ్ళకంపను ఏర్పాటు చేసి సిబ్బందితో భద్రత చర్యలు చేపట్టారు. అలాగే రోడ్ల వెంబడి కాలనీలలో వర్షపు నీరు మురుగునీరు చేరి ఇళ్లల్లోకి నీరు చేరే ప్రమాదం ఉన్న ప్రాంతాలను కూడా పరిశీలించి అక్కడ అన్నిటిని తరలించడానికి కావాల్సిన చర్యలు చేపట్టి సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలు అందరూ కూడా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున అత్యవసర పరిస్థితి అయితే తప్ప మిగిలిన సమయాల్లో బయటికి రావద్దని ప్రత్యేకంగా చిన్నారులు, విద్యార్థులు కలిగిన తల్లిదండ్రులు పిల్లలను అస్సలు బయటికి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానంగా వాగులు, వంకల వద్దకు స్కూలు లేకపోవడంతో సరదాగా ఈతకని చాలామంది వెళ్తుంటారని, ఆ విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పొరపాటున కూడా బయటికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్య సిబ్బంది అందరూ కూడా సచివాలయ స్థాయిలో అప్రమత్తంగా ఉంటూ, ప్రాథమికమైన మందులను దగ్గర పెట్టుకుని, ఎప్పటికప్పుడు గ్రామాలలో తిరుగుతూ వారికి కావలసిన మందులు అందజేసి, తగు చర్యలు కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ ఏఈ ఈరయ్య, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గోడకూలి దూడ మరణం

వెలిగండ్ల మేజర్ న్యూస్ మండలం లోని మరపగుంట్ల లో తూఫాన్ కారణం చేత వర్షం కి గోడ కూలి 3దూడలు గోడ క్రింద పడటం జరిగింది.సంబంధిత యజమాని మరియు గ్రామస్తులు కలిసి 2దూడలను సురక్షితంగా కాపాడటం జరిగింది. ఒకటి చనిపోవటం జరిగింది.

## మత్స్యకారులలకు ప్రభుత్వం ఆదుకుంటుంది: బిఆర్‌కే



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ఎదుర్కొనేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ చెప్పారు. మంగళ వారం నిజాంపట్నం హార్బర్ని సందర్శించి అక్కడ ఉన్న అధికారుల ను అప్రమత్తం చేశారు. బోట్లన్నీ హార్బర్ కి చేరుకు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుఫానుకు ముందే ప్రణాళిక వేసుకొని ఎలాంటి విపత్తులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులను అప్రమత్తం చేశారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20 వేలు చెప్పినట్లుగానే అందించారు. అలాగే తుఫాను వల్ల మత్స్యకారులకు ఎలాంటి నష్టం కలిగిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. అలాగే తుఫాన్ ప్రభావం అధికమవడంతో హార్బర్లోనే 8 నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్టిఓ కిషోర్ రెడ్డి, మోపిదేవి శ్రీనివాసరావు, నరసింహమూర్తి నాయుడు, శివ నాగరాజు, హౌసింగ్ ఏఈ లక్ష్మీనారాయణ, వీఆర్వో వేణు, నాగబాబు, నాయకులు, మత్స్యకారు, పాల్గొన్నారు.



## ఈపూరుపాలెంలో సహాయక చర్యలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి. మాలకొండయ్య ఆదేశానుసారం ఈపూరు పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని మొంథా తుఫాను కు లోతట్టు ప్రాంతంలోనే ప్రజలను సురక్షితంగా ఈపూరు పాలెం బాయ్స్ హై స్కూల్ నందు పునరావాస కేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రమును గుద్దంటి. చంద్రమౌళి, ఈపూరుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. గుర్రం. వెంకటేశ్వర్లు , బాపట్ల పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ అవ్వరు. సాంబయ్య, ఈపూరుపాలెం గ్రామపంచాయతీ ఈవో బండారు. బాబ్జి మరియు పంచాయతీ సిబ్బంది కలసి పునరావస కేంద్రంలో ఉన్న వారిని పరామర్శించి వారికి బిస్కెట్స్ భోజనాలు వాటరు వారికి కావలసినవన్నీ సమకూర్చి వారి యోగక్షేమాలు అడిగి సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐలవరం పునరావాస కేంద్రంలో 132 మంది చేరిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మంథా తుఫాను కారణంగా భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో భట్టిప్రోలు,ఐలవరం గ్రామాల నుండి సుమారు 132 మంది చేరినట్లు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పూరి గుడిసెలు,తాటాకు ఇల్లు ఉన్న వారిని ముందస్తు చర్యలుగా సురక్షిత ప్రాంతానికి తరలించి వారికి ఆహారం,తాగునీరు, విద్యుత్తు కొరకు జనరేటర్ వంటి అన్ని విధాల వసతులను కల్పించి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన ఐలవరం పునరావాస కేంద్రానికి భట్టిప్రోలు నుండి కూడా 21 మందిని మంగళవారం తరలించినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా మిగిలినవారు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నుండి నిరుపేద బాధిత కుటుంబాల వారిని ఈ శిబిరానికి తరలించి నట్లు ఆయన వివరించారు. వీరికి అవసరమైన వైద్య శిబిరం, అధికారుల పర్యవేక్షణ సిద్ధం చేశామన్నారు. ఈ పునరవాస కేంద్రాన్ని వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు,భట్టిప్రోలు ఎస్ ఐ ఎం.శివయ్య సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. వీఆర్వో లక్ష్మి, గ్రామ కార్యదర్శి,వి ఏవోలు శిబిరంలో తమ సేవలందించారు.



## తుపాను బాధితులకు వైద్య శిబిరం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో. గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటి గంగాభవాని దేవస్థానం వద్ద ఉన్న సర్వజనుల అన్నదాన సత్రంలో తూర్పు గంగను ప్రాథమిక వైద్యురాలు మౌనిక ఆధ్వర్యంలో తుఫాన్ బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ వర్షాలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి మలేరియా టైఫాయిడ్ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యగా రక్త నమూనాలు సేకరించడం జరిగింది జలుబు దగ్గు వంటి లక్షణాలు ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు గ్రామపంచాయతీ కార్యదర్శి డిప్యూటీ ఎంపీడీవో నాగమల్లేశ్వరి ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## పునరవాస కేంద్రాలను సందర్శించి బొమ్మిడి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో మండల కేంద్రమైన నిజాంపట్నం పంచాయితీ లో ధర్వేష్ పాలెం, ఎక్స్ మిల్ట్రీ కాలనీలో పునారావాస కేంద్రాల్లో ఉన్న ఎస్త కుటుంబాల వారిని మంగళవారం అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ సందర్శించి అందులో తలదాచుకుంటున్న వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు.



## పూలుకుంట్ల చెరువును పరిశీలిస్తున్న అధికారులు

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: దంత తుఫాను కారణంగా వెలిగండ్ల మండలం పూలి కుంట్ల చెరువును పరిశీలిస్తున్న కనిగిరి ఆర్డీవో కేశ వర్ధన్ రెడ్డి పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ మరియు అధికారులు ఈ చెరువు గత 20 సంవత్సరాల నుండి నిండలేదు ఈ చెరువు వల్ల ఆ గ్రామంలోని పంట పొలాలు మేకలు గొర్రెలకు ఎంతో ఉపయోగపడుతుంది నేడు అది పూర్తిస్థాయిలో నిండిపోయి తిరిగే పరిస్థితి ఈరోజు అధికారులు వెళ్లి ఆ చెరువును పరిశీలించారు వచ్చింది .



## తుఫాను తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలంలోని కూచినపూడి ,గరువుపాలెం, పంచాయితీలలో పర్వటించి తుఫాన్ తాకిడికి ప్రజల యొక్క యోగక్షేమాలు తెలుసుకున్న ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము ఈ సందర్భంగా వారు గ్రామాలలో పర్యటించి ఇబ్బందులు పడుతున్న కుటుంబాల వారిని పునరావాస కేంద్రానికి తరలించే ప్రయత్నం చేశారు. తుఫాను హెచ్చరికలతో తీరం దాటే వరకు బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి, కార్యదర్శి మురళీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు: ఎస్సై వి.మహేష్

పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని దోర్నాల ఎస్ఐ వి మహేష్ మండలం లోనిప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వైపు తమ పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ముందస్తు జాగ్రత్తతో వ్యవహరిస్తూ నిత్యవసర వస్తువులను ప్రజలు ముందుగానే ఇంటిలో భద్రపరుచుకోవాలని ఎస్ఐ సూచించారు. 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యంగా వై . చెర్లోపల్లి. గంటవాని పల్లె., చిన్న దోర్నాలపరిసర ప్రాంతాలలో వాగు లు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుందని వాగులు దాటేందుకు ప్రజలు, వాహనదారులు ప్రయత్నించవద్దని ఎస్సై ప్రజలకు తెలిపారు.

# కష్టకాలంలో తహసీల్దార్ సుడిగాలి పర్యటన

**– ప్రత్యేక అధికారి రవితేజతో కలసి పలు గ్రామాల్లో పరిశీలన**
**– సిబ్బందికి కఠిన హెచ్చరికలు**



పామూరు, మేజర్‌న్యూస్: ఎడతెరపి వర్షాల ప్రభావంతో ఏ నిమిషం ఆలస్యం చేయకుండా తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు ఫీల్డ్‌లోకి దిగి పరిస్థితులు స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులు తెలుసుకోవడమే ధ్యేయంగా ప్రత్యేక అధికారి రవితేజ యాదవ్‌తో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు. రేణిమడుగు, బోడవాడ, రావిగుంటపల్లి, పామూరు, మోపాడు రిజర్వాయర్, దూబగుంట, బొట్లగూడూరు తదితర గ్రామాల్లో కల్వర్టులు, వాగులు, రహదారుల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు సమస్యలు వెంటనే తీర్చాలని సంబంధిత శాఖల సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకూడదని వాగు దాటే ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ అడ్డంకులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలే ప్రథమం. ఎక్కడైనా ఇబ్బంది తలెత్తితే ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా తెలియ జేయండి. మనం ఇక్కడ సమస్యలను ఎదుర్కొనటానికి కాదు పరిష్కరించటానికి ఉన్నాం అని తహసిల్దార్ వాసుదేవరావు సిబ్బందిని ఉద్దేశించి గట్టిగా చెప్పారు.ప్రత్యేక అధికారి రవితేజ యాదవ్ మాట్లాడుతూ వాసుదేవరావు చొరవతో పర్యటన ఫలప్రదంగా సాగిందని పామూరు మండలం స్థాయిలో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం దిశగా దూసుకుపోతున్నాయని అన్నారు.గ్రామ ప్రజలు ఈ ఇద్దరు అధికారుల నిబద్ధతను కొనియాడుతూ ఏ అధికారులైతే గ్రామాల్లోకి వచ్చి మట్టిలోనూ దిగి ప్రజల మాట వింటారో వాళ్లవల్లే పామూరు మండలం బతికేలా ఉంది అని కృతజ్ఞత తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అజయ్ కుమార్, కృష్ణమూర్తి, ఏఎంసీచైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, యిర్రి కోటిరెడ్డి,కంచర్ల శ్రీనివాసులు, షేక్ హాజీ గౌస్, మెంటా నరసింహారావు పాల్గొన్నారు.

## చెటు కూలిపోవడంతో తొలగిస్తున్న సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు



వెలిగండ్ల మేజర్ న్యూస్ మోంథా తుఫాన్ కారణంగా వెలిగండ్ల బీసీ కాలనీలో పెద్ద వేప చెట్టు కరెంట్ తీగల మీద తెగి కింద పడటంతో వెంటనే అప్రమత్తమై సర్పంచ్ తాత పూడి సురేష్ బాబు వెంటనే కరెంట్ లైన్ మెన్ సింహాద్రి కి కాల్ చేసి కరెంట్ తీగలు కటింగ్ చేయించి తగు జాగ్రత్తలు తీసుకున్నారు, రోడ్ కి అడ్డంగా పడిన పెద్ద వేప చెట్టును జెసిబి సహాయంతో వెంటనే తొలగించటం జరిగింది, విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి రోడ్ కాలువలు క్లియర్ చేయించారు ప్రజలు ఇబ్బంది పడకుండా సహాయక చర్యలు చేపట్టిన వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు గారికీ ప్రజలు అధికారులు అభినందనలు తెలిపారు, సహాయ చర్యల్లో పాల్గొన్న వెలిగండ్ల %ఎ=ా% శివ ప్రసాద్ గారు, కరెంట్ లైన్ మెన్ సింహాద్రి, వెలిగండ్ల పంచాయతీ కార్యదర్శి సంధ్యా గారికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామాలలో పునరావస కేంద్రాలు ఏర్పాటు : తహసీల్దార్



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో తుఫాన్ ప్రభావిత ప్రాంత గ్రామాలలో బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కే రవిబాబు తెలిపారు. మండలంలోని సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ లో ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కుందుర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు వందమందికి పైగా బాధితులను పునరావస కేంద్రాలకు తరలించినట్లు ఆయన తెలిపారు సచివాలయ పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని అన్ని గ్రామాలలో అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పన్నారు పునరావాస కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు . ఈ కార్యక్రమంలో డిటి రాఘవరావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కనిగిరిలో భారీ వర్షం



కనిగిరి ,మేజర్ న్యూస్ :మొంతా తుఫాన్ కారణంగా మంగళవారం 5 సెంటీ మీటర్ల భారీ వర్షం కురిసింది .కనిగిరి పట్టణంలో ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. మ్యెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముందు చూపుతో మురుగునీరు పారే ప్రధాన కాలువలు శుభ్రం చేయించారు .అలాగే ఇటీవల కాలంలో పట్టణంలోని మురుగు కాలువలు సమస్య వచ్చిన వెంటనే శుభ్రపరుస్తున్నారు. గతంలో చిన్న వర్షం కురిసినా మురుగునీరు ప్రధాన రహదారులు పై ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడేవారు .తుఫాను కారణంగా కురిసిన వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లి పోవడం జరిగింది .తుఫాను కారణంగా పట్టణంలో డ్రైనేజి ,విద్యుత్ వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మున్సిపల్ కమీషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ,టీడీపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ టీడీపి నాయకులు వార్డులలో పర్యటించి పరిష్కారానికి చొరవ చూపారు .తుఫాను ముందస్తు చర్యలలో బాగంగా బాలికల జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి లోతట్టు ప్రాంతాలకు చెందిన 25 మందిని తరలించారు .అత్యవసర సహాయ చర్యలు చేపట్టేందుకు మున్సిపాలిటీలో 24 గంటలు పని చేసేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు .

## పునరావాస కేంద్రంలో అల్పాహారం పంపిణీ బీసీ సెల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: బాపట్ల శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు ఆదేశాల మేరకు మండలంలోని మంతెన వారి పాలెంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బీసీ సెల్ అధ్యక్షుడు పి.విష్ణువర్ధన్, వెంకటపతి రాజు మంగళ వారం పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంతెనవారిపాలెం యువత పాల్గొని అల్పాహారం పంపిణీ చేశారు.

## సముద్ర తీరా ప్రాంతాలను సందర్శించిన డిఎస్పీ



ఉలవపాడు మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావితం సందర్భంగా కందుకూరు డి.ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం మండల పరిధిలోని సుబ్బారాయుడు సత్రం, చాకిచర్ల తూర్పు,పడమర సంఘాల లోతట్టు ప్రాంతాలను మంగళవారం సందర్శించారు.డి.ఎస్.పి ఆదేశాల మేరకు సుమారు 150 మందిని ఎస్ఐ అంకమ్మ సిబ్బంది చాకిచర్ల, తుఫాన్ షెల్టర్ లకు తరలించారు.



## 15 ఎస్టీ కుటుంబాలను తొర్రగుడిపాడు పునరావస కేంద్రానికి తరలింపు:ఎంపీపీ

**ఫోను చేసిన వెంటనే అధికారులు స్పందించాలి:ఎంపీపీ యద్దనపూడి**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సహాయం కోసం ప్రజలు ఫోన్ చేసిన వెంటనే అధికారులందరూ స్పందించాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు కోరారు. చీమకుర్తి మండలంలోని తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలోని పొలాలలో తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న 15 ఎస్టి కుటుంబాలను రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తరలించారు. బండ్లమూడి, ఇలపవులూరు, గాడిపర్తివారి పాలెం వివిధ గ్రామాలలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. పునరావస కేంద్రాలను ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పరిశీలించి, అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

## తుఫాన్ తీవ్రత వల్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: ప్రస్తుతం మొంథా తుఫాన్ మంగళవారం రాత్రికి తీరందాటే అవకాశం ఉన్నందున మరింత భారీవర్షాలు పడతాయని ప్రజలు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి ప్రజలకు సూచించారు. మంగళవారం కోవిలంపాడు,మిట్టపాలెం గ్రామాల్లో పలుప్రాంతాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్లలో ఉండరాదని అదేవిధంగా తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోవిలంపాడు పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు ప్రజలకు ఇబ్బందులు వసతులు కల్పించి అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు ప్రజలు అప్రమత్తతో జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని షేక్ బుజ్జి అన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపరవైజర్ కృపావరం,విఆర్వో తిరపతయ్య, సచివాలయం సిబ్బంది,స్థానికులు ఉన్నారు.

## మొంథా బాధితులకు ఆహార పదార్థాలను అందజేసిన జాలిరెడ్డి



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మన్నేటికోట,కరేడు పంచాయితీలోని తిరుపతి కుంట,బాల కోటయ్య సంఘం పునరావాస కేంద్రాలను వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షు డు కేశవరపు జాలి రెడ్డి మంగళవారం సందర్శించారు. వారిని పలకరించి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి సహాయ సహకా రాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొక్కిలగడ్డ కృష్ణారావు,పీత్లా రామకృష్ణ, నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి,రామాల కృష్ణారెడ్డి,కలికి శివా రెడ్డి,మహిదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.